# గాంధీభవన్లో కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైద్రాబాద్ / జనవరి 8 / అక్షరం న్యూస్ –

గురువారం హైదరాబాదులోని గాంధీభవన్లో కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి ఎ ఐ సి సి కార్యదర్శి మీనాక్ష నటరాజన్, మరొక కార్యదర్శి విశ్వనాథన్, కార్యక్రమం అతిథి కళ్యాణ్ చక్రవర్తి, ఉప ముఖ్యమంత్రి బట్టి, తెలంగాణ రాష్ట్ర మంత్రులు కార్యక్రమ నిర్వాహకులు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రథసారధి గౌరవనీయులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సమావేశంలో ఏర్పాటు చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ఇటీవల పార్లమెంటులో కొత్త చట్టాన్ని తీసుకువచ్చి పనికి ఆహార పథకానికి తూట్లు పొడవడమే కాకుండా మహాత్మా గాంధీ పేరుని కూడా తొలగించడం. హేయమైనా చర్య అని ఇప్పుడు బి వి జి రామ్ జి అనే కొత్త పేరుతో పథకంను రూపొందించి కష్టపడే రైతులను, కూలీలను మోసం చేయడమే కాకుండా కార్పొరేట్ సంస్థలకు లాభం జరిగే విధంగా ఏదైతే చట్టాన్ని రూపొందించారొ దానిని వ్యతిరేకిస్తూ ఈ చట్టం దాగి ఉన్న లోసుగు లను గ్రామ గ్రామాన తెలిపే విధంగా ఒక కొత్త కార్యక్రమంలో తీసుకుంటూ పనికి ఆహార పథకం ను ప్రజల యొక్క బాగోగుల కోసం కాంగ్రెస్ పార్టీ ఆరోజు తీసుకొచ్చిన ఒక గొప్ప నిర్ణయంతో ప్రజలకు మేలు చేయడం జరిగింది అని. కాని నేటి కేద్ర ప్రభుత్వం తెచ్చిన కొత్త పథకం విషయంలో గ్రామ గ్రామాన నిరసన తెలుపుతూ కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కు తీసుకునే వరకు నిరసన కార్యక్రమాలు చేపడుతూ గ్రామ గ్రామాన తీర్మానం చేయవలసిందిగా సూచన చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయూబ్ పాల్గొని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని సమావేశం అనంతరం కలవడం జరిగింది.



# పిల్లలో కనీస విద్యా ప్రమాణాలు పెంచేందుకు దృష్టి సారించాలి




- .. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- జనవరి 31, ఫిబ్రవరి 5, ఫిబ్రవరి 23 కనీస విద్యా ప్రమాణాల పై మాక్ టెస్ట్
- పాఠశాల తనిఖీ సమయంలో ప్రతి తరగతి గదిలో 3 విద్యార్థుల ప్రమాణాలు చెక్
- ఉన్నత పాఠశాలలో 6వ తరగతి,7వ తరగతి విద్యార్థుల బేసిక్స్ పై స్పెషల్ క్లాస్
- నిబంధనల ప్రకారం జనవరి 26 నాటికి పీఎం శ్రీ నిధులను వినియోగించాలి
- విద్యా శాఖ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి, ప్రతినిధి జనవరి-08 అక్షరం న్యూస్;

పిల్లలో కనీస విద్యా ప్రమాణాలు పెంచేందుకు దృష్టి సారించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి విద్యా శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి పాఠశాలలో విద్యా నాణ్యత పెంపొందించేందుకు మండల విద్యాశాఖ అధికారి, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్, విద్యా శాఖ జిల్లా ఉన్నతాధికారులు నిర్వహించే తనిఖీలు, తీసుకునే రివ్యూ వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు.పాఠశాలల తనీఖీ నిమిత్తం విద్యా శాఖ ఉన్నతాధికారులు వీక్లీ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని, ప్రతి మండలంలో నిర్దేశించుకున్న లక్ష్యం ప్రకారం పాఠశాలల తనిఖీలను ప్రతి అధికారి కనీసం 80 శాతం పూర్తి చేయాలని అన్నారు. ప్రతి పాఠశాల తనిఖీ నాణ్యతతో ఉండాలని, చెక్ లిస్ట్ ప్రకారం ప్రతి అంశాన్ని పరిశీలించి పాఠశాల పర్యటన సంబంధించి రిపోర్టు తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు ఉండే విధంగా కృషి చేయాలని, పిల్లలు ప్రస్తుత విద్యా ప్రమాణాల స్థితిగతులను సరిగ్గా నమోదు చేయాలని అన్నారు. విద్యా ప్రమాణాలు సరిగ్గా లేకున్నా అంతా బాగుందని చూపేట్టేందుకు తప్పుడు వివరాలు ఇవ్వవద్దని అన్నారు.ప్రాథమిక విద్య మిడ్ లైన్ చెకింగ్ లో పెద్దపల్లి జిల్లా ప్రస్తుతం 17వ స్థానంలో ఉందని, తెలుగు రాయడం, చదవడం లో విద్యార్థులు చాలా వెనుకబడి ఉన్నారని, క్షత్రస్థాయి పర్యటన సందర్భంగా అధికారులు ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని పాఠశాల సిబ్బందికి తగు సూచనలు జారీ చేయాలని అన్నారు. జనవరి 31, ఫిబ్రవరి 5, ఫిబ్రవరి 23 నాడు 3 సార్లు ప్రాథమిక స్థాయి విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాల పై మాక్ టెస్ట్ నిర్వహించాలని, ప్రతి పరిక్షకు విద్యార్థులలో ఇంప్రూవ్మెంట్ ఉండే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. బట్టి పద్ధతులలో కాకుండా పిల్లలకు విషయ పరిజ్ఞానం అందేలా పిల్లలను ఇంటరాక్ట్ చేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధన జరగాలని అన్నారు. పాఠశాలల తనీఖీకి సమయంలో అధికారులు ప్రతి తరగతి గదిలో కనీసం 3 విద్యార్థుల ప్రమాణాలను ర్యాండం గా చెక్ చేయాలని అన్నారు. గణితం ప్రమాణాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. తరగతి గదిలో ప్రతి రోజు గంట నుంచి రెండు గంటల వరకు పిల్లల రీడింగ్ స్కిల్స్, గ్రహణ శక్తి పెంచే విధంగా కార్యాచరణ చేపట్టాలని అన్నారు.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 6 నుంచి 7వ తరగతి చదివే విద్యార్థులకు బేసిక్స్ దృఢంగా ఉండాలే ప్రతిరోజు గంట సమయం స్పెషల్ క్లాస్ ఏర్పాటు చేయాలని అన్నారు. 8వ తరగతి,9వ తరగతి విద్యార్థులపై సైతం శ్రద్ధ వహిస్తూ వారికి విషయ పరిజ్ఞానం సరిగ్గా అందేలా చూడాలని అన్నారు . ప్రతి ఉన్నత పాఠశాలలో సంక్రాంతి కంటే ముందు 10వ తరగతి సిలబస్ పూర్తి చేయాలని అన్నారు. 10వ తరగతి విద్యార్థులకు స్పెషల్ క్లాస్ నిర్వహించాలని అన్నారు. పాఠశాలలో పిల్లలకు మెరుగైన పద్దతిలో విద్యా బోధన అందించాలని, పాఠ్యాంశాలు పిల్లలకు అర్థమయ్యే విధంగా చూడాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలో ఉపాధ్యాయుల క్లాసెస్ ను రెగ్యులర్ గా హెడ్ మాస్టర్ లు వినాలని కలెక్టర్ సూచించారు. స్కూల్ పిల్లలకు లైబ్రరీ పీరియడ్ తప్పనిసరిగా ఉండేలా చూడాలని అన్నారు. పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు హజరు ఎఫ్.ఆర్.ఎస్ నమోదు అయ్యేలా చూడాలని అన్నారు. పాఠశాల సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు యూ.ఐ.డి.సి లో నమోదు చేయాలని అన్నారు. పీఎం శ్రీ పథకానికి ఎంపికైన 16 పాఠశాలలకు సంబంధించి 88 లక్షల నిధులు అందుబాటులో ఉన్నాయని, నిబంధనల ప్రకారం ఈ నిధులను హెడ్ మాస్టర్ లు జనవరి 26 నాటికి వినియోగించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు నూతనంగా అందించిన కంప్యూటర్లను వినియోగించాలని, ఉన్నత తరగతి విద్యార్థులకు కంప్యూటర్ నాలెడ్జ్ అందే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలో పాత సామాన్లు, స్టోరేజ్ వస్తువులను పూర్తి స్థాయిలో తొలగించాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి శారద, అకాడమిక్ మానిటరింగ్ అధికారులు పిఎం. షేక్ ,మల్లేశం ,జిసిడిఓ కవిత,మండల విద్యా ధికారులు , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు , సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

- రోడ్డు ప్రమాద బాధితులను కాపాడే వారికి రూ.25 వేల ఆర్థిక సహాయం
- ఆసుపత్రుల్లో రూ.1,50,000 వరకు క్షతగాత్రులకు వైద్య సహాయం
- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



రాజన్న సిరిసిల్ల, తంగళ్ళపల్లి, జనవరి – 08(అక్షరం న్యూస్):

రోడ్డు పై వెళ్లే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా తంగళ్ళపల్లి మండలం మండేపల్లిలో రవాణా శాఖా ఆద్వర్యంలో డ్రైవర్లు, స్కూల్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే హాజరయ్యారు. ముందుగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు రోడ్డు భద్రతా.. బాధ్యత.. ప్రమాదాల నివారణ పై పాటలు ఆలపించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు, డ్రైవర్లు, స్కూల్ విద్యార్థులు రహదారి ప్రతిజ్ఞ చేశారు.ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. దేశంలో గత ఏడాది 4,80,000 ప్రమాదాలు జరిగాయని, దానిలో 1,70,000 మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ప్రతి రోజు రోడ్డు ప్రమాదాల్లో 20 మంది మృతి చెందుతున్నారని వివరించారు. జిల్లాలో గత ఏడాది 268 ప్రమాదాలు జరిగాయని గుర్తు చేశారు. ఎక్కడైనా ఆసుపత్రికి వెళ్తే రోడ్డు ప్రమాద బాధితులే ఎక్కువ సంఖ్యలో ఉంటున్నారని తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో మొదట బాధితులు డ్రైవర్లేననీ, ప్రతి డ్రైవర్ రోజు వాహన భద్రత ప్రతిజ్ఞ చేసి ఇంటి నుంచి బయటకు వెళ్ళాలని సూచించారు. తమ కుటుంబ, పిల్లల బాద్యతను గుర్తు పెట్టుకొని జాగ్రతగా వెళ్లాలని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదంతో డ్రైవర్ తోపాటు ఎదుటివారి జీవితాలు ఇబ్బంది పడుతాయని తెలిపారు. అందరూ తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ వాహనాలు నడపాలని పిలుపునిచ్చారు. ప్రయాణికులతో మర్యాదగా ఉండాలని సూచించారు. ప్రతి నెలా రోడ్డు సేఫ్టీ కమిటి మీటింగ్ ఆర్అండ్ బీ, పీఆర్, పోలీస్, రవాణా శాఖా, ఆర్టీసీ అధికారులతో సమావేశం పెడుతున్నామని, బ్లాక్ స్పాట్స్ గుర్తింపు, నివారణ చర్యలు, సైన్ బోర్డ్స్ ఏర్పాటు తదితర చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు పూర్తిగా తగ్గించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. రోడ్డు భద్రతపై డ్రైవర్లకు అవగాహన కల్పించాలని, వైద్య పరీక్షలు చేయించాలని ఆదేశించారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడిపే వారికి పెట్రోల్ పోయవద్దనే ఆదేశాలు ఇస్తామని, నో హెల్మెట్ .. నో పెట్రోల్ అమలు చేస్తామని తెలిపారు. అందుబాటు ధరలో ఉండే హెల్మెట్ ప్రతి ద్విచక్ర వాహనదారుడు తీసుకోవాలని, వాహనం ఎక్కినప్పటి నుంచి కింద దిగే వరకూ సెల్ ఫోన్ వినియోగించవద్దని వాహనదారులకు సూచించారు. రోడ్డు ప్రమాద క్షతగాత్రులను ఆసుపత్రికి తీసుకు వెళ్లి ప్రాణాలు కాపాడే వారికి ప్రభుత్వం లిరహవీర్ గుడ్ సామ్రతాన్లి కింద రూ. 25 వేల సహాయాన్ని అందిస్తుందని, రోడ్డు ప్రమాద బాదితులకు ఆసుపత్రిలో రూ.1 లక్ష 50 వేల వరకు వైద్యం పొందే సదుపాయం ఉందని వెల్లడించారు.

### డ్రైవింగ్ లో ఉన్నప్పుడు ఫోన్ వాడవద్దు

డ్రైవింగ్ చేసేటప్పుడు ప్రతి డ్రైవర్ ఫోన్ వినియోగించవద్దని ఎస్పీ మహేష్ బీ గితే సూచించారు. అపరిచిత డ్రైవర్లు వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. స్కూల్ ఆటోలు, బస్సులలో పరిమితికి మించి విద్యార్థులను తరలించవద్దని స్పష్టం చేశారు. ఎక్కువ ప్రమాదాలు డ్రంక్ అండ్ డ్రైవ్ తోనే అవుతున్నాయని తెలిపారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ, మద్యం తాగి వాహనాలు నడపవద్దని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్ వాహనదారులు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, సైకిల్ నడిపే పిల్లలు దానికి వాడే హెల్మెట్ వినియోగించాలని తెలిపారు. మైనర్లు వాహనాలు నడపవద్దని ఒకవేళ నడిపి పట్టుబడితే వారి తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. రోడ్డు భద్రత చర్యలు పకడ్బందిగా తీసుకోవడంతో గత ఏడాదితో పోలిస్తే 40 శాతం ప్రమాదాలు తగ్గాయని వెల్లడించారు. అసలు ప్రమాదాలే జరవద్దని ఆకాంక్షంచారు. త్రిబుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవ్ చేయవద్దని సూచించారు.

### ప్రత్యేక చొరవతో ప్రతి నెలా రోడ్ సేఫ్టీ మీటింగ్

ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రత్యేక చొరవతో ప్రతి నెలా రోడ్ సేఫ్టీ మీటింగ్ పెడుతున్నారని, బ్లాక్ స్పాట్స్ నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నారని, రోడ్డు పైకే వచ్చే చెట్ల కొమ్మల తొలగింపు, ఇతర భద్రత చర్యలు చేపడుతున్నారని సిరిసిల్ల, వేములవాడ డిపో మేనేజర్లు కొనియాడారు.

### టైడ్స్ పరిశీలన

అక్కడే ఉన్న తెలంగాణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ అండ్ స్కిల్స్ (టైడ్స్)ను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బీ గితే కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సిములేటర్ పై ఎస్పీ కూర్చుని దాని వినియోగం తెలుసుకున్నారు. అలాగే అక్కడ ఏర్పాటు చేసిన ఇంజిన్, ఇతర వాహనాల విడిభాగాల వినియోగం తదితర దురై మురుగన్ వివరించారు. ఇక్కడ ఎందరికి ట్రైనింగ్ ఇవ్వవచ్చు,, ఉపయోగాలు తదితర అంశాలు ఇంచార్జి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖా అధికారి లక్ష్మన్, ఆర్టీఏ సభ్యుడు సంగీతం శ్రీనాథ్, ఆర్అండ్ బీ ఈఈ నరసింహాచారి, డీఈ శాంతయ్య, సిరిసిల్ల, వేములవాడ డిపో మేనేజర్లు ప్రకాశ్ రావు, శ్రీనివాస్, ఎంవీఐ వంశీధర్, ఏ ఎంవీఐలు రజనీ దేవి, పృధ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్లాండ్ కోసం అవసరమైతే సైనిక చర్య

**మా వద్ద చాలా అప్షన్లు ఉన్నాయంటున్న అమెరికా**

వాషింగ్టన్,జనవరి8అక్షరం న్యూస్):

గీన్లాండ్ అమెరికాలో భాగంగా మారాల్సిందేనని డోనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం స్పష్టం చేసింది. దానిపై నియంత్రణ సాధించేందుకు తమ వద్ద చాలా ఆప్షన్లు ఉన్నాయని, వాటిల్లో సైన్యాన్ని ఉపయోగించే అంశం కూడా పరిశీలనలో ఉందని వైట్హౌస్ ప్రెస్ సెక్రెటరీ కరోలిన్ లీవిట్ బుధవారం పేర్కొన్నారు . గ్రీన్ల్యాండ్ వ్యూహాత్మకంగా కీలకమైందని, ఆర్కిటిక్ ప్రాంతంలో ప్రత్యర్థులను ఎదుర్కోవడానికి దానిపై నియంత్రణ అవసరమని అధ్యక్షుడు భావిస్తున్నారన్నారు. ఆ లక్ష్యం దిశగా ముందుకువెళ్లడానికి అందుబాటులో ఉన్న అన్ని మార్గాలను పరిశీలించాలని తన బృందానికి సూచించారని చెప్పారు. వెనిజులా నేత నికోలస్ మదురోను సైనిక ఆపరేషన్ ద్వారా అమెరికా కస్టడీలోకి తీసుకున్న సంగతి తెలిసిందే. అప్పటినుంచి గ్రీన్లాండ్ పేరు వార్తల్లో వినిపిస్తోంది. గ్రీన్లాండ్ కావాలంటూ ట్రంప్ చేసిన ప్రకటన సంచలనంగా మారింది. దీనిపై 20 రోజుల్లో మాట్లాడతానంటూ ట్రంప్ వ్యాఖ్యానించారు. ఆయన ప్రభుత్వంలో గతంలో పనిచేసిన కేటీ మిల్లర్ 'త్వరలో ' అనే పోస్టు పెట్టడం కలకలం రేపుతున్నాయి. దీంతో ఈ ద్వీపాన్ని అమెరికా తన నియంత్రణలోకి తీసుకుంటుందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ట్రంప్ వ్యాఖ్యలను ఐరోపా దేశాలు వ్యతిరేకిస్తున్నాయి. వ్యూహాత్మక, ఖనిజాలతో నిండి ఉన్న ఈ ఆర్కిటిక్ ద్వీపంపై హక్కు అక్కడి ప్రజలకే ఉంటుందని ప్రకటించాయి.

# నకిలీ ప్రభుత్వ ఉద్యోగాలతో మోసం

**ఆరు రాష్ట్రాల్లో ఏకకాలంలో ఇడి దాడులు**

**ఇడి దాడులపై మండిపడ్డ బెంగాల్ సిఎం మమత**

న్యూఢిల్లీ,జనవరి8((అక్షరం న్యూస్):

ఒక వ్యవస్థీకృత ముఠా నిర్వహిస్తున్న నకిలీ ప్రభుత్వ ఉద్యోగాల కుంభకోణానికి సంబంధించి ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ గురువారం ఆరు రాష్ట్రాల్లో సోదాలు జరిపింది. బీహార్లోని ముజఫర్పూర్, మొతిహరి, పశ్చిమబెంగాల్లోని కోల్కతా, కేరళలోని ఎర్నాకులం, పండలం, అదూర్ మరియు కోడూర్, తమిళనాడులోని చెన్నై, గుజరాత్లోని రాజ్కోట్, ఉత్తరప్రదేశ్లోని గోరఖ్పూర్, ప్రయాగ్రాజ్ మరియు లక్నోలోని 15 ప్రదేశాల్లో సోదాలు కొనసాగుతున్నట్లు ఇడి అధికారులు తెలిపారు. భారతీయ రైల్వేలో మొదట ఈ కుంభకోణాన్ని గుర్తించినప్పటికీ, అటవీ, పోస్ట్, ఐటి, హైకోర్టు, ప్రజా ప్రనుల శాఖ, బీహార్ ప్రభుత్వం, ఢిల్లీ అభివృద్ధి అథారిటీ, రాజస్థాన్ సెక్రటేరియట్, ఇతర ప్రభుత్వ సంస్థలు సహా 40కి పైగా విభాగాల్లో ఈ స్కామ్ జరిగినట్లు దర్యాప్తులో తేలిందని అన్నారు. ఈ ముఠా ప్రభుత్వ అధికారిక వెబ్సైట్లను అనుకరిస్తూ నకిలీ ఇమెయిల్ ఖాతాలను వినియోగించి మోసపూరిత జాయినింగ్ లెటర్స్ పంపిందని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులుగా నమ్మించేందుకు రైల్వేలు, ఇతర సంస్థల్లో నియమించిన కొంతమంది బాధితులకు ఈముఠా రెండు నుండి మూడు నెలల వరకు జీతాల చెల్లింపులు కూడా చేశాయని అన్నారు.